# ధర్మో రక్షతి రక్షితః



నేను తొమ్మిదీ, పదో తరగతిలో చదువుతున్నప్పుడు కరుణమ్మ గారు అని ఒక తెలుగు మాష్టారు ఉండేవారు. ఆపిడ చాలా అద్భుతంగా పాఠాలు చెప్పేవారు. ఆపిడ అవడానికి క్రిష్టియన్ అయినా చాలా హృద్యంగా మన హిందువుల భాగవతం, భారతం, రామాయణం గురించి, వాటిలో సారం గురించి , పద్యాలు అవీ మా పిల్లలందరికీ స్పష్టంగా చక్కగా అందరికీ అర్ధం అయ్యేటట్లు చెప్పేవారు.

అదీ మన ఆంధ్రులు, తెలుగు వారి గొప్పదనం.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఒకరకంగా నాకు తెలుగు భాష మీద బాగా పట్టు రావటానికి, మమకారం కలగడానికి తాతగారు, అమ్మమ్మల తర్వాత ఆవిడ తరగతులు ఒక కారణం. చాలా ఓపిక ఉండేది ఆవిడకి. పిల్లలకి అర్ధం కాకపోతే ఎన్ని సార్లు చెప్పడానికి అయినా విసుక్కునేవారు కాదు.

పెద్దవారు , ఉపాధ్యాయులు పెట్టిన అమూల్యమయిన ఆ విద్యాభిక్ష ఋణం ఎలా తీర్చుకోవాలో తెలీదు నాకు. ఈ రకంగా వారిని తల్చుకుని అయినా వారి ఋణం తీర్చుకుందాము అని ప్రయత్నం మొదలు పెట్టాను.

సరే ఇక ఈ యక్షప్రశ్నల సంగతికి వస్తే , నేను ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉన్నప్పుడు, హైదరాబాదులోని గాంధీనగర్, మా ఇంటికి దగ్గరలో ఉన్న అశోక్ నగర్లోని సిటి సెంట్రల్ లైబ్రరీలోకి పుస్తకాల రెఫెరెన్సు కి ఖాళీ ఉన్నప్పుడు వెళ్ళేవాడిని...చాలా మంచి పుస్తకాలు ఉండేవి అక్కడ.

లలిత గారు అని మా కుటుంబ మిత్రులు - లైబ్రేరియన్ గా ఉండేవారు, ఆవిడ చాలా ఆప్యాయతగా ఉండేవారు. ఆవిడ ఒక రోజు నాకు ఒక చిన్ని పుస్తకం - అదే ఈ "యక్షప్రశ్నల" పుస్తకం ఇచ్చి "ఇది చదువుకో నాన్నా ఎప్పుడయిన ఖాళీ ఉన్నప్పుడు......కానీ ఒక వారంలో తిరిగి ఇచ్చెయ్యి లైబ్రరీకి" అని అన్నారు.

అయిదు రోజులు అయిపోయింది కాని, నాకు ఆ పుస్తకం చదువుకోవడానికి కుదరలేదు . సరే ఇంక రేపు ఇచ్చెయ్యాలి అనగా రాత్రి పూట కూర్చుని అందులో ఉన్న విషయసూచికలోని ప్రశ్నల సారం అంతా ఒక పుస్తకంలో రాసుకున్నాను. అలా రాసుకున్న పుస్తకం ఈ విధంగా ఈ "యక్షప్రశ్నలని" మీ ముందుకు తీసుకుని రావడానికి ఉపయోగపడింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అసలు విషయం చెప్పటం మర్చిపోయా..ఈ యక్షప్రశ్నలు కూర్పు చెయ్యటానికి అసలు కారణం మా ఆవిడ శ్రీదేవి. ఆవిడ నన్ను యక్షప్రశ్నలు వేస్తూ ఉంటుంది, అంటే మంచి ప్రశ్నలే అనుకోండి..కొన్నిటికి నాకు సమాధానం తెలీదు , అందుకని అప్పుడు ఆ ప్రశ్నకి సమాధానం చెప్పలేక అంటూ ఉంటాను, "ఇంక మొదలు పెట్టావా ప్రశ్నల పర్వం..ఆ ధర్మరాజే నీకు సమాధానం చెప్పగలడే అని"..అలా ఒక రోజు అంటూండగ గుర్తుకు వచ్చింది, నా దగ్గర ఈ యక్షప్రశ్నలు ఎక్కడో ఉండాలి అని..సరే అని వెతికి మీ ముందుకు తీసుకుని వచ్చాను.

పాండవులు అరణ్యవాసం ముగించి అజ్ఞాత వాసము కి వెళ్ళబోతారనగా ఈ యక్షప్రశ్నల పర్వం జరుగుతుంది.
ఒక బ్రాహ్మణుడు పాండవుల వద్దకు వచ్చి " అయ్యా ..నా హవ్యకవ్యములకు ఉపయుక్తమయిన కవ్వముతో కూడిన అరణిని ఒక చెట్టుకి తగిల్చి ఉండగా, ఒక జింక ఆ చెట్టుని ఒరుసుకొని పోవుచున్నప్పుడు దాని కొమ్మునకు తగులుని ఆ అరణి పోయినది, కావున మీరు త్వరగా నాకు సహాయము ఒనర్చి ఆ అరణిని తెచ్చిపెట్టుడు" అని సహాయార్ధియై నిలబడ్డాడు.

అప్పుడు ధర్మజుడు తన తమ్ములతో కలసి ఆ జింకని పట్టుకోసటానికి వెళ్ళి , దాహంతో ఆయాస భరితులై ఒక చోట సేద తీరుతూండగా, ధర్మజుని ఆజ్ఞ మీద నకులుడు పోయి దగ్గరలో ఉన్న ఒక యక్షుని ఆధీనమయిన తటాకములోని నీళ్ళు అందరికీ తీసుకుని పోదాము అని ప్రయత్నం మొదలు పెట్టాదు. అప్పుడు ఆ యక్షుడు, " అయ్యా ..ఇది నా అధీనములోని తటాకము, ముందు నా ప్రశ్నలకు సమాధానం చెప్పిన తరువాతే నీవు నీళ్ళు కొనిపోవచ్చు" అని చెప్పగా, నకులుడు ఆ హెచ్చరికని పెడచెవిన పెట్టి నీళ్ళు తాగడానికి పోగా, ఆ నీళ్ళు తాగి మరణించెను.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అలా ఒకరిని కనుగొందామని ఒకరు , వరసగా సహదేవుడు, అర్జునుడు, భీముడు వచ్చి ఆ యక్షుడి మాట లక్ష్య పెట్టక నీళ్ళు తాగి మరణించిరి.

అప్పుడు ధర్మజుడు ఆ తటాకమునకి వచ్చి మరణించిన సోదరులను చూసి..ఇది మామూలు మనుష్యుల పని కాదు అని ఎరిగి "అయ్యా, మీరు ఎవరు - ఎందులకు ఇంత కోపముతో మా సహోదరులని పొట్టన పెట్టుకున్నారు" అని అడుగగా , అంత ఆ యక్షుడు తన వృత్తాంతం తెలిపి " ముందు నీవు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పు" అని తన యక్షప్రశ్నలు మొదలుపెట్టగా, ధర్మజుడు చెప్పిన సమాధానములు ఈ కింది విధంగా ఉన్నాయి.

ఇంక చదువుకోండి...ఎక్కడ అన్నా తప్పులు కనిపిస్తే సహృదయంతో సరిదిద్దమని విన్నపం.

మీ వంశీ



PDF created with pdfFactory trial version www.pdffactory.com



| | |
|---|---|
| ఆదిత్యుని ఏది ప్రేరేపించుచున్నది | పరబ్రహ్మము |
| అతని సహాయులు ఎవరు | దేవతలు |
| అతనిని అస్తమింపచేయునది ఏది | ధర్మము |
| దేనియందుంటున్నాడు | సత్యమందు |
| దేనిచే శ్రోత్రియుడగును | వేదమును చదువుటచే |



PDF created with pdfFactory trial version www.pdffactory.com

| | |
|---|---|
| దేనిచేత గొప్పతనమును పొందును | తపస్సుచే |
| దేనిచేత సహాయువంతుడవును | ధైర్యముచేత |
| దేనిచేత బుద్ధిమంతుడగును | పెద్దలసేవచేత |
| బ్రాహ్మణులకు దేవత్వమేది | బ్రహ్మచింత |
| వారికి సద్ధర్మమేది | తపస్సు |
| వీరికి మనుష్య భావమేది | మరణము |
| వారికి అసద్ధర్మమేది | నిందించుట |
| క్షత్రియులకు దేవత్వమేది | విలువిద్య |
| వారికి సద్ధర్మమేది | యాగము |
| వీరికి మనుష్య భావమేది | భయము |
| వీరికి అసద్ధర్మము ఏది | రక్షించక విడుచుట |
| యజ్ఞ సామమెట్టిది | ప్రాణము వంటిది |
| యజ్ఞ యజుస్సెట్టిది | మనస్సువంటిది |



PDF created with pdfFactory trial version www.pdffactory.com

| | |
|---|---|
| యేది యజ్ఞమును వరించును | ఋగ్వేదము |
| యజ్ఞము దేనిని అతిక్రమించదు | ఋగ్వేదమును |
| పడుచున్నవాటిలో ఏది శ్రేష్ఠము | వర్షము |
| చల్లెడువాటిలో ఏది శ్రేష్ఠము | పిత్తనము |
| ప్రతిష్ఠకయిన వాటిలో ఏది శ్రేష్ఠము | గోవులు |
| కనెడివాటిలో ఏది శ్రేష్ఠము | పుత్రుడు |
| బ్రతికియుండియు బ్రతుకనివాడు ఎవడు | ముఖ్యమయిన యాగ యాగాదులు చెయ్యనివాడు |
| భూమికంటే పెద్దది ఏది | తల్లి |
| ఆకాశం కంటే పొడవు ఎవరు | తండ్రి |
| వాయువు కంటే జవము గలదేది | మనస్సు |
| తృణముకంటే లేస్సైనది ఏది | చింత |
| నిద్ర పోవుచు కనులు ముయ్యనివి ఏవి | మత్స్యములు |



PDF created with pdfFactory trial version www.pdffactory.com

| | |
|---|---|
| పుట్టియు చైతన్యంబు పొందనిది ఏది | గ్రుడ్డు |
| దేనికి హృదయము లేదు | రాతికి |
| వేగముచేత ఏది పెరుగును | నది |
| దోవ నడిచేవాడికి అనుకూలమేది | గుంపు |
| గృహస్థునికి స్నేహితురాలు ఎవరు | భార్య |
| రోగపీడితునకి మిత్రుడెవరు | వైద్యుడు |
| మృతి చెందిన వానికి యేది మిత్రము | దానము |
| సర్వభూతములకధిపతి ఎవడు | అగ్ని |
| ప్రాచీనధర్మమేలాటిది | అమృతము వలె అనుభవించతగినది |
| జగత్తు యే ప్రధానముతో కూడినది | వాయుప్రధానము |
| ఎవడు ఒక్కడే సంచరించుచున్నాడు | సూర్యుడు |
| మంచుకు మందు ఏది | అగ్ని |
| సిండు జలమును ఏది పొందినది | భూమి |



PDF created with pdfFactory trial version www.pdffactory.com

| | |
|---|---|
| కీర్తి యేది ముఖ్యముగా కలది | దాన ముఖ్యముగా |
| సుఖము యే ఆధారముతో కూడినది | మంచి నడవడిక |
| గొప్పతనములలో ఉత్తమగొప్పతనమెది | నేర్పరితనము |
| ధనములలో ఉత్తమధనమేది | పిసికిడి |
| లాభములలో ఉత్తమలాభమేది | ఆరోగ్యము |
| సుఖములలో ఉత్తమ సుఖము ఏది | తృప్తి |
| ఏది ఉత్తమ ధర్మము | హింసించకుండుట |
| యెల్లప్పుడు ఫలించు ధర్మము యేది | వేదోక్తధర్మము |

| | |
|---|---|
| జనులుదేనిణచి దుఃఖించరు | మనస్సును |
| ఎవరితోటి సాంగత్యం చెడదు | సాధువులతోటి |
| దేనిని పిడిచి ప్రియుడవుచున్నాడు | గర్వమును |
| దీనిని పిడిచిన వాడు ఏడవడు | కోపమును |
| దేనిని పిడిచిన వాడు ద్రవ్యవంతుడగును | ఆశను |
| దేనిని పిడిచినవాడు సుఖవంతుడగును | లోభమును |



PDF created with pdfFactory trial version www.pdffactory.com

| | |
|---|---|
| విప్రుని కొరకు దానమెందుకవును | పాపనివృత్తికై |
| పనివారలకు దానమెందుకవును | రక్షణకై |
| రాజులకిచ్చుట ఎందుకవును | భీతికై |
| లోకము దేనిచేత ఆవరింపబడినది | అజ్ఞానముచేత |
| లోకము దేనిచే ప్రకాశింపదు | చీకటిచే |
| దేనిచేత స్నేహితులను విడుచుచున్నాడు | కృపణతచే |
| దేనిచే స్వగతమును పొందడు | సంగముచేత |
| పురుషుడెట్లు మృతించినవాడవును | దరిద్రుడయిన ఎడల |
| దేశమెట్లు చెడినదవును | రాజు లేనియెడల |
| శ్రాద్ధమెట్లు చెడినదవును | శ్రోత్రియుడు లేనియెడల |
| యాగమెట్లు చెడినదవును | దక్షిణ ఇవ్వని యెడల |
| దిక్కేది | సాధువులు |
| జలమేది | ఆకాశము |
| అన్నమేది | భూమి |



PDF created with pdfFactory trial version www.pdffactory.com

| | |
|---|---|
| విషమేది | యాచించుట |
| శ్రాద్ధ కాలమేది | బ్రాహ్మణుడు వచ్చినప్పుడు |
| తపస్సేది | తన ధర్మమననుష్ఠించుట |
| దమమెయ్యది | మనస్సునణుచుట |
| క్షమయేది | శీతోష్ణాదులనోర్చుట |
| లజ్జ ఏది | దుష్కార్యములనుండి మరలుట |
| జ్ఞానమేది | యథార్థమును తెలుసుకొనుట |
| శమమేది | చిత్తమణుగుట |
| దయ ఏది | అందరి సుఖము కోరుట |
| ఆర్జవమేమని చెప్పబడును | బుద్ధి సమముగా ఉండుటయని |
| పురుషులకు శత్రువు ఏది | కోపము |
| పురుషులకు వ్యాధి ఏది | లోభము |
| పురుషులలో సాధువెవడు | అన్నిటికనుకూలుడు |



PDF created with pdfFactory trial version www.pdffactory.com

| | |
|---|---|
| పురుషులలో అసాధువెవడు | దయలేని వాడు |
| మోహము ఏది | ధర్మములను తెలుసుకొనక ఉండుట |
| మానమేది | తనయందు పక్షముంచుట |
| ఆలస్యమేది | ధర్మములను చెయ్యకుండుట |
| శోకమేది | అజ్ఞానము |
| స్థైర్యమేమనబడును | తనధర్మమందు సందేహించకుండుట |
| ధైర్యమేది | ఇంద్రియనిగ్రహము |
| స్నానమేది | చెడ్డతలంపులేకుండుట |
| దానమేమిటిది | జంతువులను కాపాడుట |
| పండితుడెవడు | ధర్మములను తెలుసుకున్నవాడు |
| నాస్తికుడు ఎవడు | మూర్ఖుడు |
| కామమెయ్యది | సంసారహేతువే |



PDF created with pdfFactory trial version www.pdffactory.com

| | |
|---|---|
| మత్సరమేది | మనస్సున తపించుట |
| అహంకారమేది | నిండు అజ్ఞానము |
| దంభమేది | చేసిన ధర్మమును తెలిపించుట |
| దైవమేది | దానఫలము |
| పైశున్యమేమిటిది | ఇతరుల నిందించుట |

ఎక్కడ అన్నా తప్పులు కనిపిస్తే సహృదయంతో సరిదిద్దమని విన్నపం.

మీ వంశీ

Key words: Yaksha Prasna, Prashna, Dharma Raju, Pandavulu

Vamsi M Maganti www.maganti.org contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com